8వ పాఠం మే 16-22

# విశ్వాసము కలిగియుండుట

## సబ్బాతు మధ్యాహ్నము మే 16

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : మార్కు 8:11,12, మార్కు 4:40, ఎఫెసీ 2:8, హెబ్రీ 11, ప్రకటన 14:12**

**కంఠతవచనం: "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది" (హెబ్రీ 11:1).**

విశ్వాసము అనునది వైఫై లేక ఇంటర్నెట్ కనెక్షన్ వంటిదని ఎవరో ఒకరన్నారు. మీరు వైఫైని చూడలేరు. కానీ అది నీకు కావలసిన శక్తితో నిన్ను జత కలుపును. నిజముగానే విశ్వాసమును చూడలేము. అయితే మనకు విశ్వాసము లేని యెడల ఆయన నీతో ఒక బాంధవ్యములో కొనసాగలేడు.

నేడు దేవునితో నీ విశ్వాసము ఎంత బలముగా ఉన్నది? గత కాలములో నీ విశ్వాసము బలహీనముగా ఉన్నదా? కొన్ని విషయాలలో నీకు అనుమానమును కలిగించుటకు తగిన అనుభవము మీకు కలిగియుండవచ్చును. ఇప్పుడైతే దేవునితో నీ బాంధవ్యము అంటిపెట్టుకొని యుండవచ్చును. ఇక నీలో ఎదుగుదల లేదు. సమస్యను ఏ విధముగా పరిష్కరించాలో నీకు తెలియకపోవచ్చును లేక నీ విశ్వాసము ఒక గులాబీ మొగ్గ, రోజా పుష్పముగా వికసించి దాని పరిమళము గది నిండా వెదజల్లినట్లుగా ఉన్నదేమో? ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన కంఠత వచనము ప్రకారము విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమైయున్నది. విశ్వాసమనునది మనము చూడలేనివి కూడా నిజమైనవే అని నమ్మడమైనది. (హెబ్రీ 11:1)

మనకు మనముగా విశ్వాసమును ఇచ్చుకొనలేము. బైబిలు ఈ విధముగా చెప్పుచున్నది. మీలో ప్రతివానికి దేవుడిచ్చిన విశ్వాసమును మీ మనసులో జ్ఞాపకముంచుకొనుడి. (రోమా 12:3) దీనిని బట్టి విశ్వాసము అనునది దేవుని యొద్ద నుండి వచ్చిన వరమైయున్నది. (రోమా 12:3, ఎఫెసీ 2:8,9) దేవుడు మన కొరకు మరియు మనలో చేయుచున్న సమస్త కార్యములను బట్టి ఆయన యందు మనకు విశ్వాసము కలిగెను.

''విశ్వాసము'' అనే అంశమును గూర్చి ఈ వారము మనము అన్వేషించబోవుచున్నాము. ''అనుమానము'' అనే అంశమును గూర్చి మనము ఏమి చేయబోవుచున్నాము? బలమైన విశ్వాసము గూర్చి యేసు మనకు యేసు ఏమి చెప్పుచున్నాడు? మరియు యేసును గూర్చిన విశ్వాసము (ప్రకటన 14:12) (యేసు యొద్ద నుండి వచ్చు విశ్వాసము) అనగా దాని అర్థమేమిటి?

మే 23 సబ్బాతు దినము ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం మే 17

## సరియైన ఒక సూచక క్రియను నాకు చూపుము (మార్కు 8:11,12)

దేవుడు ఎర్ర సముద్రమును పాయలుగా చేయడమును లేక యేసు గ్రుడ్డివాడిని స్వస్థపరచుటను నేను చూచినచో అప్పుడు నేను నమ్మేదను. ఎవరో ఒకరు చెప్పుట మీరు విని యుండవచ్చు లేక నీవు కూడా ఇదే విధముగా విషయాలను గురించి తలంచి యుండవచ్చును.

బైబిలు కాలములలో జీవించిన ఇశ్రాయేలీయుల కన్నా విశ్వాసమును కలిగి యుండుట మనకు ఇప్పుడు సులభమైనదా? ఇశ్రాయేలీయులకు సొంతముగా పరిపూర్ణ బైబిలు వారికి అప్పటిలో అందుబాటులో లేదు. నేడు అనేక విషయాలను చరిత్ర నుంచి చదువుచున్నట్లు మీరు కూడా ఒక చరిత్రను చూచి చదువుకొనునట్లు వారికి ఒక సుదీర్ఘమైన చరిత్ర కూడా లేదు. గతించిన కాలములో వారి యెడల దేవుడు చూపించిన ప్రేమను జ్ఞాపకము చేసుకోమని మోషే ఇశ్రాయేలు ప్రజలకు బోధించెను. (ద్వితీ 4:7-10, ద్వితీ 8:2,3 చదువుడి) ఇశ్రాయేలీయుల నుంచి మనము వేరుగా వున్నాము. మనకు సహాయపడుటకు 6,000 సంవత్సరాల బైబిలు చరిత్ర మనకున్నది. (యోహాను 20:30,31 చదువుడి)

ప్రతి యుగములోను ఒక సూచక క్రియను లేక నిదర్శనము కావాలని ప్రజలు కోరారు. అయితే మన చుట్టూ వున్నదంతయు, దేవుని కొరకైన రుజువుగా వున్నది. నీవు మత్తయి 24 చదివిన యెడల యేసు మాట్లాడిన అనేక విషయాలలో ఎన్నో విషయాలు ఇప్పటికే నెరవేరినవి. అనేక విషయాలు ఇప్పుడు సంభవించుచున్నవి.

**యేసు జీవించిన దినములలో ప్రజలు ఆయన నిజముగానే దేవుని కుమారుడని నిరూపించుకొనుటకు ఒక సూచక క్రియను చూపమని అడిగిరి. అయితే అప్పటికే దేవుడు అనేక గుర్తులను ఇచ్చెను. మార్కు 8:11, 12లో యేసు ఏ విధముగా జవాబిచ్చెను?**

యూదయ నాయకులు చేసినట్లు మనకు కూడా యేసుతో వాదిస్తూ ఆయనకు ఒక పరీక్ష పెడదామా? యేసు తన ఆత్మ యందు పెద్ద నిట్టూర్పు విడిచి తన బాధను వ్యక్తపరచెను.

మనకు విశ్వాసము లేనందున మనము కూడా ఆయనను అటువంటి బాధకు గురి చేద్దామా? మనము నమ్ముటకు అవసరమైన అన్ని విషయాలను యేసు ఇప్పటికే మనకు అనుగ్రహించెను.

"యూదులకు సూచక క్రియలు అవసరము లేదు. రుజువు వారికి సహాయపడదు. వారికి ఇంకా అధికమైన జ్ఞానము అవసరము లేదు. వారికి నూతన హృదయములు అవసరమై యుండెను". ఎలెన్ జి.వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 406. అయితే మన విషయమేమిటి? మనకు కూడా నూతన హృదయములు అవసరమున్నదా?దేవునితో మనకు నిజమైన బాంధవ్యము అవసరమైయున్నదా? బహుశ మనకు ఒక సూచక క్రియ అవసరమే లేదు. మన బైబిళ్లలో ఎంతో జ్ఞానమున్నది.

మనకు విశ్వాసము లేనందున యేసు యొక్క ఆత్మ యందు పెద్ద నిట్టూర్పు విడిచేటట్లు మనము చేయకూడదు. (మార్కు 8:12) తోమాను చూచి యేసు పలికిన మాటలను జ్ఞాపకము చేసుకొనుడి. యేసు- నీవు నన్ను చూచి నమ్మితివి. చూడక నమ్మినవారు ధన్యులని అతనితో చెప్పెను. (యోహాను 20:29 మరియు హెబ్రీ 11:1 కూడా చదువుడి) విశ్వాసమునకు తగిన

కారణములు మనకివ్వకుండా ఆయనను నమ్మమని దేవుడు మనలను అడగడు. ఆయన ఇప్పటికీ మనకు అనేక కారణాలను అనుగ్రహించెను. అయితే మనము విశ్వాసము కలిగి యుండాలని దేవుడు మనలను ఎన్నడూ బలవంతము చేయడు. కావాలనుకుంటే మనకు ఆయనను అనుమానించుటకు ఎన్నిక చేసుకొనవచ్చును. లేని యెడల మన విశ్వాసము బలముగా ఎదుగుటకు సహాయపడే విషయాలను గూర్చి ఆలోచించుకొనవచ్చును.

**దేవుని యందు నీకున్న విశ్వాసమును గూర్చి 60 సెకండ్లలో మాట్లాడు. దేవునితో నీకున్నబాంధవ్యమును గూర్చి నీ విచ్చిన జవాబు నీకేమి చెప్పుచున్నది?**

## సోమవారం మే 18

## మన విశ్వాసమును యేసు వెదకుచున్నాడు (మార్కు 4:40)

యేసు తన అనుచరులను (శిష్యులు) గూర్చి మార్కు 4:40లో ఏమి చెప్పెను? మత్తయి 15:21–28లో పేర్కొనబడిన స్త్రీ యొక్క విశ్వాసముతో దానిని పోల్చి చూచుడు.

మనము యేసు యొక్క అనుచరులము అని చెప్పుకొనవచ్చును. అయితే అంత మాత్రాన మన విశ్వాసము చాలా బలముగా ఉన్నదని అర్థము కాదు. యేసు ఈ లోకములో జీవించిన కాలములో ఆయన యందు వారికి నమ్మకమున్నదని కొంత మంది జనులు చెప్పేవారు. అయితే యేసు మాత్రము యదార్థముగా వారి హృదయములలో ఏమున్నదో చూసేవాడు. (యోహాను 2:23, 25)

**లూకా 7:1–10లో వృత్తాంతమును చదువుడి. ఈ వృత్తాంతము నుండి విశ్వాసమును గూర్చి మనము ఏమి నేర్చుకొనగలము?**

మార్కు 9లో ఒక మనుష్యుని కుమారుడు దురాత్మ ప్రభావము క్రింద బాధపడుచుండగా ఆ మనుష్యుడు దురాత్మ తన కుమారుని విడిచి వెళ్లిపోవునట్లు ఆజ్ఞాపించమని యేసును కోరినట్లు చదువుచున్నాము. అయితే ఆ మనుష్యుడి విశ్వాసము బలహీనముగా వున్నది. అందుకతడు ఈ విధముగా కోరెను. “వెంటనే ఆ చిన్నదాని తండ్రి నమ్ముచున్నాను. నాకు అపనమ్మక ముండకుండా సహాయము చేయుమని బిగ్గరగా చెప్పెను”. (మార్కు 9:24)

ఈ కథనములలో ప్రజల యొక్క విశ్వాసమును యేసు ఏ విధముగా గమనించాడో మీరు చూస్తున్నారా? కొంతమంది ప్రజలకు బలమైన విశ్వాసము ఉన్నది. కొందరు బలహీనమైన విశ్వాసము కలిగినవారు కూడా వున్నారు. వారి విశ్వాసమును బట్టి యేసు కొన్ని అద్భుత కార్యములను చేసెను. లేక వారి విశ్వాసము బలముగా ఎదుగుటకు యేసు కొన్ని అద్భుతాలు చేసెను.

నమ్ముటకు పరిశుద్ధాత్మ మనకు సహాయము చేయును. అయితే సాతానుడు మాత్రము యేసును అనుమానించే విధముగా నడిపిస్తాడు. మన జీవితములలో సంభవించే సమస్యలను గూర్చి దేవుడు లక్ష్యము చేయడని మనము ఆలోచించే విధముగా వుండాలని సాతానుడు కోరుకుంటాడు. అనుమానమునకు దుర్మార్గమైన శక్తి మన మీద వుంటుంది. అనుమానాన్ని అనుమతిస్తే అది మన హృదయములలో నిరంతరము బలముగా ఎదుగును. అందుచేత మన హృదయములలో నుండి అనుమానమనే చెడు లక్షణమును లేశమైనా లేకుండా

తీసివేసుకోవాలి. మీ అనుమానములను ఆధారము చేసుకొని మీరు కార్యరూపములో స్పందించవద్దు. మీకు కలిగిన అనుమానమును గూర్చి మాట్లాడవద్దు. ఆ విధముగా మీరు ప్రవర్తించినప్పుడు అనుమానమునకు మీ జీవితమును అదుపు చేసే అవకాశమును మీరు ఇవ్వనపుడు ఆ అనుమానములు దానంతటఅవే చచ్చిపోతాయి. విశ్వాసము మరియు ప్రేమ మీ హృదయములో ఎదగవలెను". – ఎలెన్ జి వైట్, విశ్వాసము మరియు క్రియలు పుట 17.

దేవుని గూర్చి, ఆయన ప్రేమను గూర్చి, బైబిలును గూర్చి మీకున్న అనుమానములను ఏమి చేస్తారు? అబ్రహాము, మోషే మరియు యోబుతో దేవుడు మాట్లాడినట్లు నీవు కూడా ఆయనతో మాట్లాడుటకు ఆయన మనలను ఆహ్వానించుచున్నాడు. దేవుడు చేసే ప్రతి విషయమునకు కారణాలను మనము ఎల్లప్పుడు యదార్థముగా గ్రహించలేకపోవచ్చు. అయితే దేవుడు తన ప్రణాళికతో కలిసి పనిచేయమని మనల్ని ఆహ్వానించుచున్నాడు. పరిపూర్ణముగా అర్థము కాని విషయాలలో మనమాయనను సంపూర్ణముగా నమ్మవలెను.

**విశ్వాసము కలిగి యుండుటకు నీకు గల కారణములన్నిటిని గూర్చి ఆలోచించు. అదే సమయములో నీవు గ్రహించలేని విషయాలను న్యాయముగా అంగీకరించి విశ్వాసములో ఎప్పుడు ఏ విధముగా జీవించగలవు?**

## మంగళవారం                                                     మే 19

## విశ్వాసము అనునది ఒక భావము కాదు. (ఎఫెసీ 2:8)

యేసు ఈ విధముగా చెప్పెను. మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల ఈ కొండను చూచి ఇక్కడ నుండి అక్కడకు పొమ్మనగానే అది పోవును. (మత్తయి 17:20) నీవు ఆవగింజను చూస్తే అది ఎంత చిన్నదో నీకు తెలియును. అయితే అంత చిన్నపరిమాణములో నీకు విశ్వాసమున్నను పెద్ద విషయాలు సంభవించునట్లు చేయగలవు. దీనిని బట్టి చూస్తే విశ్వాసము అవసరమైయున్నది. ఒక ఆవగింజ పొలములో విత్తబడినప్పుడు అది మొలకెత్తి పెద్ద మొక్కగా ఎదుగును. (మత్తయి 13:31, 32) అదే రీతిగా మన విశ్వాసము కూడా ఎదుగుతూ వుండవలెను.

**మనము రక్షింపబడుట, మన విశ్వాసమును గూర్చి ఎఫెసీ 2:8 మనకు ఏమి చెప్పుచున్నది? దేవుడు నాకు ఏమీ ఇవ్వలేదు. కాబట్టి నాకు విశ్వాసము లేదు. అని ఎవరైనా అనవచ్చు. ఈ ఆలోచన ఎందువలన తప్పు?**

విశ్వాసము అనునది పరిశుద్ధాత్మకు మనము ఇచ్చే జవాబైయున్నది. దేవుడు మనలను తన హృదయమునకు దగ్గరగా చేర్చుకొనుటకు ఆయన పరిశుద్ధాత్మతో పనిచేయును. మన హృదయములో ఈ పనిని చేయుటకు మనము పరిశుద్ధాత్మను అనుమతించవలెను. (యిర్మియా 31:3) దేవునిని నమ్మినపుడు ఆయన మనలను తన ప్రేమ, కృపతో రక్షించును. మన పాపముల నిమిత్తము మరణించిన యేసును అంగీకరించినపుడు దేవుడు మనకు ప్రేమను, క్షమాపణను అనుగ్రహించును. ఈ బైబిలు సత్యమును అర్థము చేసుకొనుట ద్వారా దేవునితో మనకు బాంధవ్యము ఏర్పడును.

మరొక విషయము ఏమిటంటే విశ్వాసము అనునది ఒక భావము మాత్రము కాదని మనము గుర్తుంచుకోవాలి. అనేకులు ముందుగా వారి జీవితములో సంతోషమనే భావము నింపబడాలని ఎదురు చూచుట వలన అంతవరకు వారు విశ్వాసములో జీవించారు. విశ్వాసమనునది ఒక భావము కాదు లేక స్పర్శ చేత లేక తాకి తెలుసుకొనేది కాదు. సంతోషమును దేవుని యొద్ద నుండి వచ్చును. ముందుగా మనము విశ్వాసులుగా జీవించవలెను. అప్పుడు దేవుడు మనలను ఆశీర్వదించును. సంతోషకరమైన భావమును కలుగజేయును"- ఎలెన్ జి వైట్, తొలి వ్రాతలు, పుట 72.

కొందరు వారి హృదయాలలో దేవునికి సమీపముగా ఉండరు. లేక వారు మంచి క్రైస్తవులుగా వారు ఆలోచించరు. ఈ కారణములను బట్టి వారికి విశ్వాసము లేదని వారు తలంచెదరు. మంచి మరియు చెడు సమయములలో కూడా దేవుని యందు నమ్మకము కలిగియుండుటే విశ్వాసము. మన జీవితాలలో ఏమి సంభవించుచున్నవో మనము పరిపూర్ణముగా గ్రహించలేకపోయినను దేవుని యందు మాత్రము మన నమ్మకము నిలిచియుండాలి.

మతపరమైన మన అనుభవము మన భావముల యొక్క ఆధీనములో వుండే విధముగా మనము అనుమతించకూడదు. ఇక దేవునిలో మనకున్న బాంధవ్యమును మన భావముల యొక్క ఆధీనములో వుండకూడదు. దేవుడు నీకు చాలా దూరముగా వున్నాడని నీవు భావించుచున్నావా? అది కూడా నీకు ఎక్కువ విశ్వాసము అవసరమైనపుడు దేవుడు నీకు దూరముగా వున్నాడని భావించుచున్నావా? అటువంటి సమయాలలో దేవునికి ప్రార్థించు. మార్కు 9:24లో పేర్కొనబడిన వృత్తాంతములో తండ్రి చేసినట్లు నీవు కూడా చేయుము.

ఈ బైబిలు వాక్యాలను పరిశీలించుడి. హెబ్రీ 12:1,2; 2 దినవృ 15:7, రోమా 3:24-26 మరియు లూకా 7:50. నీ విశ్వాసము మరియు దేవునితో నీ బాంధవ్యము బలముగా ఎదుగునట్లు ఈ వాగ్దానములను నీ యెడల ఉపయోగించమని దేవునిని అడుగుము. నీవు దేవునికి చేసే ప్రార్థనలో భాగముగా ఈ వాక్యాలను చేర్చుము.

## బుధవారం మే 20

## విశ్వాసమునకు ఉదాహరణలు (హెబ్రీ 11)

నేడు హెబ్రీ 11వ అధ్యాయమును చదువుటకు కొంత సమయమును మీరు కేటాయించండి. మధ్యలో ఆపకుండా ఆ అధ్యాయమునంతటిని చదవండి. తరువాత మరల రెండవసారి దానిని చదవండి. ఈ క్రింద పొందుపరచిన ప్రశ్నలకు మీ తలంపులను వరుస క్రమములో వ్రాయండి.

-1వ వచనము చదువుడి. నీవు ఇప్పుడు చూడలేని ఏ విషయము కొరకు నేడు నీవు నిరీక్షించుచున్నావు? నీ జీవితావసరములను గూర్చి నీ ఆధ్యాత్మిక అవసరాలను గూర్చి నీవు ఆలోచించుము.

– నీ వ్యక్తిగత జీవితములో యేసును గూర్చిన విశ్వాసము యొక్క పాత్ర ఏమిటి? మరియు ఆయన ఏ విధముగా నీకొక నూతన హృదయమును, జీవమును అనుగ్రహించెను.

– 3వ వచనమును మరొకసారి చదువుము. ఆకాశమును, భూమిని దేవుడు సృజించెను.

ఆయన సజీవుడైయున్నాడు. ఈ బైబిలు సత్యమును నమ్ముట మనకు ఎందువలన సులువైన విషయముగా ఉన్నది?

– 6వ వచనమును చదువుడి. మీ సొంత మాటలలో ఈ వాక్యము అందించుచున్న వర్తమానమును వ్రాయుడి.

–వచనములు 7–40, బైబిలులో వున్న వేర్వేరు మనుషుల జీవితాలను గురించి మాట్లాడుచున్నవి. వారికి దేవునితో ఉన్న బాంధవ్యమును నీవెట్లు పొందగలవు? బలహీనమైన విశ్వాసము కలిగిన ఒకనికి నీవెట్లు సహాయపడగలవు? ఈ క్రింద కొన్ని ఉద్దేశములు పొందుపరచబడినవి:

**ఒక స్వల్పమైన విశ్వాసము (ఆవగింజంత పరిమాణము) సహితము శక్తివంతమైనదే. దేవునితో నీకు బాంధవ్యము ఎదుగుటకు నీకు విశ్వాసము అవసరము. (మత్తయి 17:20)**

నీవు దేవునితో కలిసిపనిచేయుటకు ఇష్టపడుచున్నావా? అయితే ఆయన నీ విశ్వాసము ఎదుగునట్లు నీకు సహాయము చేయును.

**దేవుడు తన వాక్యముతో బైబిలు మనతో మాట్లాడినప్పుడు ఆ మాటలను మనము వినినప్పుడు మనకు విశ్వాసము కలుగును. (రోమా 10:17)**

అనుదినము మనము బైబిలు పఠనము చేసి ప్రార్థించవలెను.

**నీ విశ్వాసము ఎదుగునట్లు నీకు సహాయము చేయమని దేవునికి ప్రార్థించు. (లూకా 17:5)**

ఒక తండ్రి దురాత్మ ఆవరించిన తన కుమారునితో వున్న విషయమును గుర్తుచేసుకో. తండ్రి యేసు యొద్దకు వచ్చి కన్నీళ్లతో నిండిన తన కనులతో ఈ విధముగా యేసును వేడుకొనెను. ప్రభువా నాకు విశ్వాసమున్నది. నా బలహీనమైన విశ్వాసము బలముగా ఎదుగునట్లు నాకు సహాయము చేయి (మార్కు 9:24). మన అవసరమును చూడగలదు. అధిక విశ్వాసమును మనకు అనుగ్రహించుమని దేవునిని మనము అడగవచ్చును.

**నీకు అనుమానములున్నవి గనుక నీ విశ్వాసమును విడిచిపెట్టకుము. (మార్కు 9:24)**

నీవు సమాధానము చెప్పలేని ప్రశ్నలు నీకున్నవి గనుక దేవుని నమ్ముట మానవద్దు. నీ ప్రశ్నలను దేవుని యొద్దకు తీసుకొనివెళ్లు. దేవుడు నిన్ను రక్షిస్తాడని నీ జీవితము చూపించాలి. (ఫిలిప్పి 2:12–16)

**పరిశుద్ధాత్మను అంగీకరించు.** నీ జీవితములో పరిశుద్ధాత్మను అనుగ్రహించమని దేవునిని వేడుకో.

**నీ విశ్వాసము జీవితములో కనిపించాలి –** గుర్తుంచుకోండి. విశ్వాసము భావమునకు కాదు నమ్మాలని తీసుకున్న తీర్మానమే. విశ్వాసమనగా కష్ట సమయాల్లో దేవునిని చూడలేనపుడు ఆయన అక్కడున్నాడని జ్ఞాపకముంచుకో. (2 కొరింథి 5:7)

**దేవుడు చేసిన సహాయమునకు ఆయనకు వందనాలు సమర్పించు–** నీ విశ్వాస్యత చాలా గొప్పది అనే ఇంగ్లీషు కీర్తన చదువుడి. నీ వ్యక్తిగత వందన సమర్పణ ప్రార్థనగా ఎంచుకో.

## గురువారం మే 21

## యేసును గూర్చిన విశ్వాసము (ప్రకటన 14:12)

త్వరలో ఈ భూలోక చరిత్ర అంతమునకు వచ్చును. ఆ సమయములో జీవించుచున్న దేవుని ప్రజలను గూర్చి త్రిదూత వర్తమానములు మాట్లాడుచున్నవి. దేవుని ప్రజలు దేవుని ఆజ్ఞలను గైకొనుచు యేసును గూర్చిన విశ్వాసమును కలిగియుందురు.

**ప్రకటన 14:12 చదువుడి. యేసును గూర్చిన విశ్వాసము అనగా అర్థమేమిటి?**

1890లో సెవెంతుడే ఎడ్వంటిస్తు క్రైస్తవ సంఘ సభ్యులు యేసును గూర్చిన విశ్వాసము మరియు త్రిదూత వర్తమానములను గూర్చి ఒక అవగాహనకు వచ్చెను. ఆ సమయము వరకు ఎడ్వంటిస్టు సంఘ బోధనలలో దేవుని యొక్క పది ఆజ్ఞలకు ఇచ్చినంత ప్రాధాన్యత శుభవార్తకు ఇవ్వలేదు. ఎలెన్ జి వైట్ ఈ విధముగా వ్రాసెను. క్రైస్తవ సంఘముగా మనము విధిగా దేవుని ధర్మశాస్త్రమును గైకొనవలెను అని ప్రకటించితిమి. అయితే యేసుని గూర్చిన విశ్వాసము కూడా చాలా ప్రాముఖ్యమైనందున దానిని విధిగా గైకొనవలెను అని ప్రకటించలేదు. ధర్మ శాస్త్రము మరియు యేసును గూర్చిన శుభవార్త ఈ రెండు అంశములు జతచేయబడియున్నది- ఎన్నిక చేయబడిన వర్తమానములు పుస్తకము 3 పుట 172. హెబ్రీ 11లో పరిశుద్ధులైన స్త్రీ మరియు పురుషుల జాబితా ఉన్నది. అయితే వారి విశ్వాసము యేసు యొక్క బలమైన విశ్వాసముతో పోల్చదగినది కాదు.

**మత్తయి 26:36-42లో వ్రాయబడిన వృత్తాంతమును చదువుడి. ఈ వృత్తాంతములోని యేసును గూర్చిన విశ్వాసము విషయములో ఈ వాక్యాలు మనకు ఏమి బోధించుచున్నవి?**

మనము యేసును గూర్చిన విశ్వాసము కలిగి యున్నప్పుడు మనము ఆయనకు బైబిలుకు విధేయులైయుంటాము. అనుదినము యేసుతో మనకు సజీవమైన అనుభవము కలిగియుంటుంది. జీవితములో యేసు అతి ప్రాముఖ్యమైన భాగముగా వుంటాడు. జీవితములో ఆయన లేకుండా దేవునితో మనకు బాంధవ్యమును కలిగియుండలేము.

మనకు యేసును గూర్చిన విశ్వాసము ఉన్నప్పుడు యేసు మనతో జీవిస్తాడు. ఆయనను గూర్చిన విశ్వాసము మన హృదయములలో జీవించును. మన విశ్వాసమునకు యేసే కారణము. కొన్ని సమయాలలో మన విశ్వాసము బలహీనముగా ఉండవచ్చు. అయితే యేసు బలమైనవాడు, అర్హుడు లేక యోగ్యుడు. (ప్రక 5:9) యేసును గూర్చిన విశ్వాసము మనము కలిగియుండవచ్చును. అప్పుడు మన సొంత జీవితాలలో ఆయనకు సంబంధించిన విశ్వాసము మనలో కనిపిస్తుంది. ఎవరైతే ఆయనను నమ్ముదురో వారికి దేవుడు తన ప్రేమ, క్షమాపణను అనుగ్రహించుట వలన మనము జీవించుచున్న సాక్షులుగా వుంటాము.

**యేసును గూర్చిన విశ్వాసము నీకు ఎంత కావాలి? నీ హృదయములో వున్న గర్వమును ఖాళీ చేయమని దేవుని సహాయమును కోరుకొనుము. ఈ విశ్వాసమును అనుగ్రహించమని దేవుని అడుగుము. ప్రభువా విశ్వాసము లేకుండా నేను నిన్ను సంతోషపరచలేను. నీవు జీవించుచున్నవాడవని నేను నమ్మి నీ యొద్దకు వచ్చుచున్నాను. నా హృదయపూర్వకముగా నేను నిన్ను వెదకిన యెడల నీవు నాకు ప్రతిఫలమిచ్చెదవని నేను నమ్ముచుంటినని వాగ్దానము చేస్తున్నాను అని హెబ్రీ 11:6లో వున్న వాక్యము నా వ్యక్తిగత ప్రార్థనగా చేయుచున్నాను ప్రభువా! ఆమెన్.**

**శుక్రవారం** **మే 22**

## అదనపు అధ్యయనం

దేవుని యొక్క ప్రేమను, ఆయన అనుగ్రహించు క్షమాపణను అంగీకరించినపుడు దేవుడు మనలను క్షమించి అంగీకరిస్తాడు. ఈ వరములను దేవుడు మనకు యేసును బట్టి అనుగ్రహిస్తాడు. మన విశ్వాసమును బట్టి దేవుడు మనలను పరిశుద్ధులుగా చేయును. (అపో.కా. 26:18) మన జీవితములోనికి యేసును ఆహ్వానించినచో మనము దేవుని బిడ్డలమగుదుము. (యోహాను 1:12) దేవుని కుమారుని యందు విశ్వాసముతో జీవిస్తాము. (గలతీ 2:20)

యేసు లేకుండా మనమేమియు కాము. నిస్సహాయకులుగా వుంటాము. కేవలం యేసు మాత్రమే మనలను రక్షించును. ఈ బైబిలు సత్యమును గ్రహించినప్పుడు బలహీనులముగా ఇక ఎన్నడు ఉండము. బలవంతులుగా అవుదుము. యేసు మన హృదయములలో జీవించగలడు. ప్రార్థన, బైబిలు పఠనము, విశ్వాసము మన జీవితములలోనికి యేసును తీసుకొని వచ్చును. యేసు మనలను పట్టుకొనియుండును. పడిపోకుండా ఆయన చేయును" –ఎలెన్ జి వైట్, స్వస్థతా సువార్త పరిచర్య, పుట 182.

ప్రార్థన మరియు కొద్దిసమయము ఉపవాసముండుట ద్వారా నీ విశ్వాసమును బలపరచుకో, ప్రతి విధమైన గర్వము, స్వార్థమును నీ హృదయములో నుంచి తొలగించుకొని హృదయమును ఖాళీ చేసుకొనుడి. దేవుని ఆత్మ మరియు ఆయన శక్తితో మీ హృదయమును నింపుకొనుడి. ఈ విషయాలన్నింటిని గూర్చి దేవునికి విన్నపము చేయుడి. దేవుని మీద నీవు ఆధారపడునట్లు చేయమని సంపూర్ణ విశ్వాసముతో ప్రార్థించుము. దేవునిని సేవించుటకును, ఆయన పరిచర్య చేయుటకును నీ సంపూర్ణ జీవితమును ఆయనకు సమర్పించుకొనుము. అప్పుడు దుష్ట దేవతలకు, భూమి మీద వున్న నాయకులకు వ్యతిరేకముగా పరిశుద్ధాత్మ సహాయపడును" – ఎలెన్ జి వైట్, యుగయుగాల అభీష్టము పుట 431.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. సాతాను అతని దూతలకు వ్యతిరేకముగా పోరాడుటకు పరిశుద్ధాత్మ మనకు సహాయము చేయును. ఈ పోరాటములో మనము విజయము సాధించుటకు ఏ ఐదు విషయాలు చేయవలసి యున్నదని పైన పేర్కొనిన యుగయుగాల ఆకాంక్ష నుండి పేర్కొనబడిన వాక్యాలు చెప్పుచున్నవి?
2. దుష్ట శక్తులపై పోరాడే విషయములో విశ్వాసమునకున్న పాత్ర ఏమిటి?
3. నీ జీవితములో ఇప్పుడు దుష్టత్వమునకు వ్యతిరేకముగా నీవు చేసే పోరాటములో విజయము సాధించుట కొరకు పరిశుద్ధాత్మ నీకు ఏ విధముగా సహాయపడుచున్నాడు?
4. హెబ్రీ 10:23 చదువుడి. ఏ బైబిలు సత్యమును ఈ వాక్యము బోధించుచున్నది? ఈ వాక్యములో ఏ వాగ్దానమున్నది? మన విశ్వాసమునకు అంటిపెట్టుకొని, దానిని ఇతరులతో పంచుకొనుట ఎందువలన చాలా ప్రాముఖ్యము?

❋✶❋